www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 247 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 26 బుధవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3

Volume : 13 | Issue : 247 | Rangareddy | Editor : Yela.Purushotham | 26 Wednesday,November,2025 | Pages : 4 +4 | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ
## పునరుద్ధరించిన మెన్ బ్యారక్స్, కోర్ట్‌రూమ్స్ ప్రారంభం



కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నగర నిజం ప్రతినిధి):బాలానగర్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. సురేష్ కుమార్ పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఓ వారీగా కేసుల సమీక్ష, 2023, 2024, 2025 సంవత్సరాల ప్రధాన కేసుల పరిశీలన, అన్ని కేసుల సమగ్ర సమీక్ష చేపట్టారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు అన్ని విభాగాల సిబ్బందితో పరస్పర చర్చలు నిర్వహించారు.తదుపరి నకిలీ పత్రాలు, మోసం కేసులపై సమీక్ష నిర్వహించి, ఇన్‌స్పెక్టర్, డీఐలు, ఇతర ఎస్సైలు మరియు సిబ్బందికి సాధారణ మార్గదర్శకాలు అందించారు.అదనంగా, నూతనంగా పునరుద్ధరించిన పురుషుల వసతి గృహం (మెన్ బ్యారక్స్) మరియు కోర్ట్‌రూమ్స్‌ను ప్రారంభించిన సురేష్ కుమార్, పోలీసు సిబ్బంది ఫిర్యాదుదారులు మరియు బాధితులతో మర్యాదగా, సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు.

## మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం
## పెద్దపీట -గడ్డం శేఖర్ యాదవ్

- శంషాబాద్ (మం) నర్కూడలో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన గడ్డం శేఖర్ యాదవ్



రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):తెలంగాణ లో మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, నర్కూడ మాజీ ఉపసర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో మహిళల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు గడ్డం శేఖర్ యాదవ్. స్థానిక మాజీ ఎంపీటీసీ గౌతమి అశోక్ తో కలిసి డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేసిన శేఖర్ యాదవ్.... ప్రజా ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను ఏ కరువు పెట్టారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని గడ్డం శేఖర్ యాదవ్ ప్రకటించారు. ఇందిరా గాంధీ తరహాలో మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మహిళా లోకం ఆశీర్వదించాలని గడ్డం శేఖర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్, మాజీ వార్డు సభ్యుడు కుమార్ గౌడ్ తదితర డ్వాక్రా సంఘాల మహిళా నేతలు పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగాలలో అవకాశం ఇవ్వకుంటే
## పరిశ్రమలను ముట్టడిస్తాం

- శివసేన పార్టీ నాయకుల హెచ్చరిక



చౌటుప్పల్ నవంబర్ 25 (నగర నిజం) :యాదాద్రి–భువనగిరి జిల్లా పరిశ్రమలకు పెట్టింది పేరని జిల్లాలోని పరిశ్రమలలో ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తెచ్చుకొని స్థానికులకు అన్యాయం చేస్తున్నారని దీనిని శివసేన ఎంత మాత్రం సహించదని స్థానికులకు 85% అవకాశము ఇవ్వాలని లేకుంటే పరిశ్రమలను ముట్టడిస్తామని బాతరాజు వెంకటేష్, పూస శ్రీనివాస్ హెచ్చరించారు.మంగళవారము రోజు స్థానిక చౌటుప్పల్ శివసేన కార్యాలయములో జిల్లా ముఖ్యుల సమావేశములో మాట్లాడినారు.తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది నిధులు, నీళ్లు, నియామకాల కోసమని, పరిశ్రమ యాజమాన్యాలు తలతిక్క పనులు చేస్తూ నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, దీనిని శివసేన సహించదని వెంటనే అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.వారం రోజుల్లో అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుంటే పెద్ద ఎత్తున అందోళనలు చేస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమం లో జిల్లా శివసేన నాయకులు కార్యాలయ ప్రముఖ్ శివకుమార్, గౌటి బాలమురళి, ఊదరి బాలమల్లేష్, నమిలే శేఖర్, బానుక కిషన్, బోయిన క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్ నవంబర్ 25 (నగర నిజం) :శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో అయ్యప్ప మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరన మొగుదాల హర్షిని జన్మదినోత్సవం సందర్భంగా తల్లి తండ్రులు మొగుదాల సాహిత-రమేష్ గౌడ్, గ తేజశ్రీ అన్నప్రసాద వితరణ చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం మా కుటుంబ సభ్యుల అదృష్టం కలియుగ ప్రత్యక్ష దైవం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామని నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరుస్తాడు.నిత్యం ప్రతి ఒక్కరు అయ్యప్ప నామస్మరణ చేయాలి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి గురుస్వామి,గురుస్వాములు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి కంచరకుంట్ల వెంకటరెడ్డి ఉప్పు ఆంజినేయులు, పెద్దగోని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్, మలిగె శ్రీను,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్, పల్సం రాజేష్, పాశం కృష్ణ, బోరెం శ్రవణ్ కుమార్ రెడ్డి, కేతరాజు మహేష్ , కొండమడుగు శ్రావణ్, పెంబర్ల గణేష్,అమృతం అశోక్,అల్లి కృష్ణ,మంద విజయ్ రెడ్డి,ముమ్మడి నవీన్, జాజుల శివ,తేజశ్వర్,ఉప్పు సాయిదుర్గ జోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరనిజం
# జిల్లా అనుబంధం

## వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలను
## పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత



రాయికల్ నవంబర్ 25 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్, కోరుట్ల మండలం జోగానిపల్లి లో ఏర్పాటుచేసిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను మంగళవారం జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు చేసిన వరి దాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలన్నారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు విక్రయించాలని సూచించారు.

## తల్లిదండ్రులు తిట్టారనే మనస్తాపంతో
## పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య



సికింద్రాబాద్ నవంబర్ 25 (నగరనిజం న్యూస్ ): హబ్సిగూడలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపింది. తన నివాస భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. శ్రీచైతన్య పాఠశాలలో బాలిక చదువుకుంటుంది. తల్లిదండ్రులు తిట్టారనే మనస్తాపంతో ఈ దారుణానికి పాల్పడింది. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సరిగా చదవడం లేదని, మార్కులు తక్కువ వస్తున్నాయని తల్లిదండ్రులు మందలించారని పోలీసులు తెలిపారు.

## తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు
## షెడ్యూల్ విడుదల

- మూడు విడుతల్లో ఎన్నికలు
- మంగళవారం నుంచే అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు
- 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు



హైదరాబాద్ నవంబర్ 25 (నగరనిజం న్యూస్ )తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ మంగళవారం నుంచే అమలులోకి వస్తుందని వెల్లడించారు. ఒక దశకు మరొక దశకు మధ్య రెండు, మూడురోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.తొలి దశలో 4200 సర్పంచ్ స్థానాలు, 37,440 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. తొలి దశ ఎన్నికల నామినేషన్లకు ఎల్లుండి నుంచే అవకాశం ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచే ఓట్ల లెక్కింపు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారన్నారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారని ఎస్ఈసీ కుముదిని పేర్కొన్నారు. ఈ నెల 27నుంచి తొలి దశల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. నవంబర్ 30 నుంచి రెండో విడత ఎన్నికలకు నామినేషన్లు మొదలుకానుండగా.. మూడో దశ నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 3వ తేదీన ప్రారంభమవుతుందని రాణి కుముదిని వివరించారు.

నగరనిజం



# గ్రామపంచాయతీ ఎన్నికలలో కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం

- 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గించి బి.సి గొంతు కోశారు.
- అమలులో చాలా జిల్లాలలో 10 శాతం కూడా అమలు చేయలేదు.
- నిప్పులు చెరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య
- రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల దిగ్బంగం,రాస్తారోకో,నిరసనలకు పిలుపు



హైదరాబాద్ నవంబర్ 25 (నగరనిజం న్యూస్ ) గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు. ఇప్పటికే బీసీ రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 తగ్గించి బీసీల గొంతు కోశారని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుంటే ఇంకొక వైపు చాలా జిల్లాలో కేటాయించిన 22 శాతం కూడా అమలు చేయడం లేదని ఇది బి.సి.లను నట్టేట ముంచడమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య విమర్శించారు.మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్కర్నూల్ జిల్లాలో 460 సర్పంచ్ పదవుల్లో బీసీలకు 83 మాత్రమే బి.సి.లకు కేటాయించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో 31 గ్రామ పంచాయితీల్లో ఒక సర్పంచ్ కూడా బీసీలకు దక్కని వైనం ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం గ్రామా పంచాయితీ 473లలో బి.సి.లకు 23 మాత్రమే కేటాయించిన కేవలం 11శాతమే సర్పంచ్ పదవులు కేటాయించి దగా చేసారు. అలాగే ఖమ్మం జిల్లాలో కూడా 10 శాతం దాటలేదు.పంచాయతీ ఎన్నికల్లో ఎటువంటి శాస్త్రీయత లేకుండా అధికారులు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేశారు. జిల్లాను యూనిట్ గా తీసుకొని అధికారులు చేసిన మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో తీరని తప్పుడు విదానాల జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 42శాతం బీసీ రిజర్వేషన్ల మాట నష్టం దేవుడెరుగు కానీ, ఉన్న బీసీ రిజర్వేషన్లకి ప్రభుత్వం గండికోడుతుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు బీసీ రిజర్వేషన్లను అతితక్కువగా కేటాయించడం మోసం చేయడం కాదా? 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18 నుంచి 22 శాతం వరకు రిజర్వేషన్లను అమలు చేశారని, తాజా ఎన్నికల్లో 16 నుంచి 20శాతం వరకే రిజర్వేషన్లు కేటాయించారని ఆరోపిం చారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ సీటు కూడా రిజర్వ్ కాలేదని, మండలాల వారీగా చూస్తే పలు జిల్లాలో అనేక మండలంలో గత ఎన్నికల్లో కన్నా బీసీ కోటాను తగ్గించారు. బీసీ రిజర్వేషన్ కోటాను తగ్గించి జనరల్ కోటా రిజర్వేషన్ పెంచారని, బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెట్టే కుట్ర జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన అన్ని రిజర్వేషన్ వివరాలను సేకరిస్తున్నాం, అతి త్వరలోనే తమ కార్యవరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం 10 జిల్లాల్లో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీలకు దక్కలేదు. వివరాలు ఇలా మండలాలు -27 యున్నవి. ఇది చాలా దుర్మార్గమైన విషయం. ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం, తిరుమలాయపాలెం. నల్గొండ జిల్లాలో దామరచర్ల, నేరేడుగొమ్ము, సూర్యాపేట జిల్లాలోచివ్వెంల, పాలకీడు. మంచిర్యాల జిల్లాలో భీమారం, కాసిపేట, కోటపల్లి, మందమర్రి, నెన్నెల. ఆదిలాబాద్ జిల్లాలో బజార్ హత్నూర్, మావల, నేరడిగొండ. సాత్నాల, సోనాల, సిరికొండ. భూపాలపల్లి జిల్లాలోమహాముత్తారం, పలిమెల. మహబుబబాద్ జిల్లాలో కేసముద్రం, కురవి, ఇనుగుర్తి, సీరోలు. డోర్నకల్, మరిపెడ. ఆసిఫాబాద్ జిల్లాలో బెజ్జూర్, నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట. రంగారెడ్డి అమనగల్లు లో ఒక్క గ్రామా పంచాయితీ కూడా బి.సి.లకు రిజర్వేషన్ దక్కలేదు.గ్రామాలు (జనాభా ఎక్కువగా ఉండడం, రొటేషన్ పద్ధతిలో కలిసిరావడం వల్ల) రిజర్వ్ కాగా.. కొన్ని మండలాల్లో ఒకటి, రెండు గ్రామాలే దక్కాయి. ఇప్ప టివరకు అందిన వివరాల ప్రకారం 27 మండలా ల్లోనైతే బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానమూ దక్కలేదు. గతంలోనూ ఇదే పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారయ్యా యని, అప్పట్లోనూ బీసీలకు రిజర్వ్ కాని, మండలాలు ఉండేవని అధికారులు చెప్తున్నారు. కానీ ప్రస్తుతం బీసీ ఉద్యమం బలంగా యున్న బి.సి.లకు అన్యాయం జరిగింది. ఇది సహించరని నేరమన్నారు.నష్టపోకుండా వెంటనే దిదుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.సర్పంచ్ రిజర్వేషన్లను జిల్లాలో యూనిట్ గా కాకుండా మండల యూనిట్ గా తీసుకోవాలి.సీట్లు కేటాయింపులో బీసీలకు జరిగిన అన్యాయం విషయమే తీవ్ర ఆందోళన మొదలైంది. ఇది గమనించి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలను వెంటనే మొదలుపెట్టాలి.బీసీ రిజర్వేషన్ల కేటాయింపుపై తిరిగి సమయం ఇచ్చి సరైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, బి.సి ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర బి.సి సంఘం అధ్యకులు రాజేందర్, బి.సి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ళ సతీష్, బి.సి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బానాల అజయ్, బి.సి రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం కార్యదర్శి భీం రాజు,బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఏ.లత , బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ శివ కుమార్, పాండు,అంజి గౌడ్, బి.సి యువజన సంఘం ప్రెసిడెంట్ వర్కింగ్ తిరుమల గిరి అశోక్, జక్కా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిమినల్ లాయర్ సావల్ల జన్మదిన వేడుకలు



హైదరాబాద్ నవంబర్ 25 (నగరనిజ న్యూస్ ) ప్రముఖ క్రిమినల్ లాయర్ సావల్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఆయన నివాసం లో ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు మిత్రులు బంధువులు తో కలిసి ఆయన నివాసంలో వేడుకలు జరిగాయి. ప్రముఖ సంఘ సేవకులు కాసమొల్ల కృష్ణ ఈ వేడుకలకు హాజరై కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాసమొల్ల కృష్ణ మాట్లాడుతూ సత్యనారాయణ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆయనను ప్రతి ఒక్క లాయర్ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు

# హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం



హయత్‌నగర్, నవంబర్ 25, (నగర నిజం) మహిళలపై హింస నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం మరియు అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఇందిర ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులకు మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందే మార్గాలపై కీలక సూచనలు అందించారు. సమాజంలో పెరుగుతున్న నేరాలు, హింసను ఎదుర్కోవడంలో ప్రతి మహిళ సురక్షితంగా ఉండేందుకు అవగాహన అత్యంత ముఖ్యమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, ప్రొఫెసర్ నాగేంద్ర, డాక్టర్ గీతా నాయక్, అంతర్గత ఫిర్యాదుల కమిటీ కన్వీనర్ డాక్టర్ అనిత పాల్గొని విద్యార్థుల్లో అవగాహన పెంపు అవసరాన్ని వివరించారు. మహిళలపై హింసను తగ్గించడంలో విద్యాసంస్థలు ముందుండాలని వారు తెలిపారు. కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

- ఔటర్ రింగ్ చుట్టుపక్కల 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం
- సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంపు
- రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ
- ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్త నిర్మానాలు
- హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు
- కబినెట్ కీలక నిర్ణయాలు ఇవీ..!



హైదరాబాద్ నవంబర్ 25 (నగరనిజం న్యూస్ )జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఔటర్ రింగ్ చుట్టుపక్కల ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు నాలుగు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించింది. ఈ సందర్భంగా పలు కీలక విషయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట, ఓఆర్ఆర్ ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీ లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన జీహెచ్ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్ లను సవరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్ కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించారు.2. రాష్ట్రంలో ఇప్పుడున్నఎన్పిడిసిఎల్ ఎస్పిడిసిఎల్ రెండు డిస్కమ్‌లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి.3. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలను కేబినెట్ సమగ్రంగా చర్చించింది. విద్యుత్ విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించింది. పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేండ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది.4. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేండ్ల కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్లు వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్ ను ముందుగా మన డిస్కమ్ లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.5. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్‌ను తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్ కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధించి ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది.6. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్టీపీసీకి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది.. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకొని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది.7. హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరులో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జీహెచ్ఎంసీపరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14 వేల 725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించుకొని.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్‌లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.9. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.10. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.

# సూర్యనగర్ జేబిఎస్ నూతన బస్ సర్వీస్ ప్రారంభం




ఎల్బినగర్, నవంబర్ 25, (నగర నిజం): హయత్ నగర్ డివిజన్ పరిధిలో సూర్యనగర్ వయా డబుల్ బెడ్‌రూమ్ కుంట్లూర్ రోడ్ మీదుగా హయత్‌నగర్ నుండి జేబిఎస్ వరకు నడిచే నూతన బస్ సర్వీస్‌ను ఈరోజు జిహెచ్ఎంసి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. సూర్యనగర్ నుండి ఈ బస్సు రోజుకు రెండు సార్లు ı ఉదయం 8:10 గంటలకు, సాయంత్రం 6:10 గంటలకు ı ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ నూతన బస్ సర్వీస్ సూర్యనగర్ పరిసరాల్లోని దాదాపు 8-10 కాలనీల ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రత్యేకంగా ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుంది” అని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రజల డిమాండ్‌ను బట్టి భవిష్యత్తులో మరిన్ని బస్సులు, కొత్త మార్గాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బండారి భాస్కర్, హయత్ నగర్ బస్సు డిపో మేనేజర్ విజయ్, పరిసర కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తీగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ
# కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. తీగాపూర్ గ్రామ మహిళలు ఈ చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, ఈ పంపిణీని పర్యవేక్షించారు. మహిళా సంఘాల నాయకత్వంలో అర్హులైన ప్రతి మహిళకు చీరలను అందించేలా ఏర్పాట్లు చేశారు. ఇది మహిళా సాధికారతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోందని ఈ సందర్భంగా పలువురు తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేసిన ఈ చీరలను అందుకున్న మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో శానిటేషన్ కార్మికుల సమస్యలపై మాట్లాడిన కార్పొరేటర్ లచ్చి రెడ్డి




ఎల్బీ నగర్, నవంబర్ 25, (నగర నిజం): నేడు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ మీటింగ్‌లో బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ శానిటేషన్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారికి అందాల్సిన సౌకర్యాలు, భద్రతా ప్రమాణాల లోపాలు, పరికరాల కొరత వంటి అంశాలను వివరంగా కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. కష్టోపాధిగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తగిన ప్రోత్సాహం, శ్రేయస్సు చర్యలు ప్రభుత్వము మరియు జిహెచ్ఎంసి తీసుకోవాలని కోరారు. పారిశుద్ధ్య రంగం నగర ఆరోగ్యానికి వెన్నెముకలాంటిదని, ఈ కార్మికుల సేవలకు గౌరవం మరియు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉన్నదని కార్పొరేటర్ అన్నారు. కౌన్సిల్ మీటింగ్‌లో ఆయన సూచనలు సమావేశం దృష్టికి రావడంతో అధికారులు సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు-ఉర్సు భద్రతపై జేపీ దర్గాలో ఏసీపీ శ్రీకాంత్ గౌడ్,




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం కొత్తూరు మండలం సీఐ నరసయ్య ఆధ్వర్యంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు జేపీ దర్గా ఉర్సు నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణపై శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ జహంగీర్ పీర్ దర్గా వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు.ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం పంపిణీ వంటి నియమ ఉల్లంఘనలపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఉర్సు ఉత్సవానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దర్గా పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి, ప్రజలు భయం లేకుండా భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్యశిల్లారెడ్డి,గోపాలకృష్ణ, నాయకులు రవి గుప్తా,రషీద్ ఖాన్, గోపాల్ నాయక్,కాజా,లింగం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక




వలిగొండ, 25 నవంబర్, (నగర నిజం):యాదాద్రి-భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత, నిధుల వినియోగంలో జవాబుదారీతనం లక్ష్యంగా అధికారులు సమగ్ర సమీక్ష చేశారు.ఈ ప్రజావేదిక నిర్వహణకు మొత్తం రూ.4,40,77,894 వ్యయం అయినట్లు తెలిపారు. అందులో కార్మికుల వేతనాల రూపంలో రూ.4,25,87,430, పదార్థాల కొనుగోలుకు రూ.14,90,464 వినియోగించినట్లు వివరించారు.కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రిసైడింగ్ అధికారి సురేష్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజిలెన్స్ అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి, అంబుడ్స్‌మెన్ విరమల్లు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఆదిత్య వర్ధన్ పాల్గొన్నారు. పనుల నాణ్యత, పర్యవేక్షణ విధానం, కార్మికుల హాజరు, బిల్లింగ్ ప్రక్రియపై అధికారులు స్పష్టమైన సూచనలు అందించారు.మండల స్థాయి నుంచి ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఏపిఒ పరుశురాం, ఎస్ఆర్‌పి నరేందర్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. రికవరీ చర్యల్లో భాగంగా టిఏస్ వద్ద నుంచి రూ.15,268, పిఎస్ వద్ద నుంచి రూ.4,750, ఎఫ్ఏ వద్ద నుంచి రూ.1,144, ఈసి వద్ద నుంచి రూ.1,000 చొప్పున మొత్తం రూ.22,162 రికవరీకి ప్రతిపాదించినట్లు వెల్లడించారు.గ్రామస్థాయిలో లభ్యమైన ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార చర్యలకు అధికారులు స్పందించడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో

- బండోనీగూడ గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్,



షాద్నగర్ నవంబర్ 25 నగర నిజం మహిళల గౌరవం పెంచడమే సీఎం రేవంత్ రెడ్డి గారి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లక్ష్యమని, వారి ఆశీర్వాదంతోనే ప్రగతి వైపు అడుగులు వేస్తున్నారని మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, అన్నారు. మంగళవారం నందిగామ మండల పరిధిలోని బండోనీగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో గ్రామంలో మహిళా సహాయ సంఘాలకు చీరలు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, ఇంద్ర కమిటీ సభ్యులు జాలగూడెం ఆంజనేయులు, టీచర్ పాండు, ఉపాధ్యక్షుడు యాదయ్య, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు



వలిగొండ నవంబర్25..నగరనిజం.. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్‌కుమార్ రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అరూరు గ్రామపంచాయతీ రోడ్డు అభివృద్ధి పనులు, మత్స్యగిరి గుట్ట సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించి, అనంతరం బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ౦ "కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉంది. ప్రతి గ్రామంలో రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయాలను మెరుగుపరచడం మా లక్ష్యం. వలిగొండ మండలాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాం" అన్నారు.కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, వలిగొండ మాజీ ఎంపీపీలు నూతి రమేష్‌రాజ్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, అరూరు సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచులు జి. నుల దానయ్య, పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ బై కాని ముత్యాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహారెడ్డి, తుమ్మల శ్రీనివాస్, అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ రవుల స్వామి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల మురళి, తుమ్మల సంతోష్ కుమార్, పసుల ఎన్నయ్య, సత్యనారాయణ, అరూరు గౌడ్ సంఘం అధ్యక్షుడు కళ్లెం బాలశంకర్, రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్ కుమార్, కోయగూర మధు, మీసాల మత్స్యగిరి, కొడితల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ డ్వాక్రా భవనం శంకుస్థాపన

- కాంగ్రెస్ పార్టీ కోత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగోళ్ళ హరినాథ్ రెడ్డి
- గూడూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి హరినాథ్ రెడ్డి గారు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. మహిళా మణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. గత ప్రభుత్వ హయాంలో నాసీ రకమైన చీరలు పంపిణీ చేశారు.. కానీ ప్రజా ప్రభుత్వంలో నాణ్యమైన చీరలు ఇందిరా శక్తి పేరిట మహిళా లోకానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఒక పెద్దన్న లాగా నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నారు.. మరియు డ్వాక్రా భవనం శంకుస్థాపన చేయడం ద్వారా మహిళలు అందరి తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రివర్గానికి మరియు ప్రజల మెచ్చిన ప్రజానాయకుడు ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్ షాద్నగర్ శాసనసభ్యులు గౌరవ వీర్లపల్లి శంకర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పొదుపు సంఘాల గ్రామ అధ్యక్షురాలు గట్టు అనురాధ మరియు కాంగ్రెస్ పార్టీ గూడూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, పిఏసిస్ వైస్ చైర్మన్ పద్మారావు, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసారం రాజు, ఉపాధ్యక్షుడు మోడీ శేఖర్, నాయకులు మైలారం సంజీవ, గట్టు చంద్రయ్య, మైలారం పెద్ద యాదయ్య , గుండు కుమార్, దయాకర్, మధుసూదన్ రెడ్డి ,మల్లేష్, మైలారం విశాల్ ,లక్ష్మయ్య ,బెస్త కృష్ణ ,కుమ్మరి యాదయ్య, వడ్ల గోపాల్, సలీం పాషా, రాఘవేందర్ గౌడ్, నరసింహ, సంపత్ మరియు మహిళా పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

- కలాల్ చంద్రశేఖర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 25:::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలాల మండల్ దౌలాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కలాల్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కలాల్ చంద్రశేఖర్ గౌడ్, హన్మంత్ రెడ్డి,ఎం నర్సిములు, లక్ష్మి నర్సిములు, చంద్రనాయక్, అజ్మతుల్లా ఖాద్రి, ఆశప్ప డప్పు, పంచాయతీ సెక్రెటరీ స్వప్న, పంచాయతీ నాయకులు కార్యకర్తలు, మహిళసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్,



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం. ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను ఆయన పంపిణీ చేసిన నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్, ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రధాన్యత ఇస్తుందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్, రంగాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోట మహేందర్, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

నగరనిజం

25 మంగళవారం,నవంబర్,2025

# ప్రజలకు ఇబ్బంది కలిగించే మద్యం నూతన దుకాణ స్థలాలపై చర్యలు తీసుకోవాలి

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన గజ్వేల్ బిజెపి నాయకులు..



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్,25,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్లో వైన్స్ యొక్క నిర్మాణం జరుగుతుంది ఇదే సంగాపూర్ రోడ్ లో సంతోషిమాత దేవాలయం ఐఓసీ సముదాయం బాలికల ఎడ్యుకేషనల్ హబ్ ప్రజలు ఉదయం పూట సాయంత్రం వాకింగ్ చేసుకునే గ్రౌండ్ కలదు ఇట్టి గ్రౌండ్ ఎదురుగానే వైన్స్ నిర్మాణం జరుగుతుంది గతంలో పిడిచేడు రోడ్ లో జననివాసాల మధ్య వైన్స్ ఉండడం వలన అక్కడ మందు తాగి విచక్షణ కోల్పోయి చత్రపతి శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేయడం వల్ల గజ్వేల్ లో చాలావరకు గొడవలు జరిగాయి ఇది పరిణామం దృశ్య దేవాలయ'కు నిత్యం మహిళలు వస్తుంటారు ప్రజల శ్రేయస్సు దృష్టి పెట్టి నిర్మాణంలో ఉన్న వైన్స్ ను మరొక ప్రదేశంలో మార్చగలరని సిద్దిపేట కమిషనర్ విజయ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మరి శ్రీను, దేవులపల్లి మనోహర్ యాదవ్, వెంకట్ రెడ్డి, సురేష్, శివకుమార్, నాయిని సందీప్, బార్ అరవింద్, మంకిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

- తొడుపునూరి శారద కాశీనాథ్ దంపతులకు సన్మానం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్ ,25,(నగర నిజం): గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం తొడుపునూరి శారద కాశీనాథ్ దంపతుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, అందరికీ హనుమాన్ స్వామి అనుగ్రహం ఉండాలని ప్రతి మంగళవారం దాతల సహకారంతో నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ కార్యక్రమంలో భాగంగా శారద కాశీనాథ్ దంపతుల సౌజన్యంతో ఈరోజు పులిహోర పంపిణీ చేయడం జరిగిందని అలాగే ఇటీవల భగవద్గీత శ్లోకాలు ఆన్లైన్లో మైసూర్ పీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న తొడుపునూరి శారద 700 శ్లోకాలు కంఠస్థం చేసి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు సిరిపురం సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, రమేష్, గందే సంతోష్, మహిళా విభాగం నాగమణి కైలాస స్వాతి,నాగరాణి తదితరులు పాల్గొన్నారు

# విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు


- పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలి
- విధుల్లో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం:వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాద్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులుగాని, శాఖాపరమైన సమస్యలుగాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# శ్రీశైలం పరాకామణి హుండీ లెక్కింపులో పాల్గొన్న దేవరకద్ర స్వాములు

- స్వామి వారి ఒక నెల ఆదాయం 7కోట్ల 86లక్షల,64వేల 376రూపాయలు



నవంబర్ 25,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంకు చెందిన శివస్వాములు మరియు అయ్యప్ప స్వాములు శ్రీశైలంలో స్వామివారి సేవ చేయడానికి వెళ్లారు. ఈ సేవలో భాగంగా మంగళవారం రోజు శ్రీశ్రీశ్రీ నాగేంద్ర దుర్గ దత్త సాయి సేవా సంఘం తరఫున భూషణ్ అయ్య స్వామి మరియు శ్రీరాములు అయ్య స్వామి ఆధ్వర్యంలో దేవరకద్ర కు చెందిన స్వాములు పరాకామణి( హుండీ) లెక్కింపులో పాల్గొన్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి హుండీ ఒక నెలకు వచ్చిన మొత్తం లెక్కింపు చేపట్టగా 7కోట్ల 86లక్షల 64వెల 376రూపాయలు వచ్చిందని స్వాములు తెలిపారు. అదేవిధంగా స్వామివారి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భూషణ్ అయ్యస్వామి,శ్రీరాములు అయ్యస్వామి,లాల్కోట కేంగురి అంజన్న యాదవ్ గురుస్వామి,కేంగురి బాల్ రాజ్ గురుస్వామి,వడ్ల యాదయ్య గురుస్వామి,కర్నల శివకుమార్ గురుస్వామి,డోకూర్ రాజు రెడ్డి స్వామి,డీజే రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రేస్ అధ్యక్షుడు ధారాసింగ్‌శుభాకాంక్షలు

- జుంటిపల్లి ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 25::వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ధారాసింగ్ అన్నను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యాలాల్ మండల్ జంటిపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

# దేవాలయ ఉద్యోగులకు మంత్రి కొండా సురేఖ బాసట

- 36 మంది లబ్ధిదారులకు రూ. 96.21 లక్షలు అందజేత
- అర్చకులు, ఉద్యోగులే దేవాదాయ శాఖకు వెన్నుముక
- మీ సేవలు గుర్తిస్తాం... అందరికీ అండగా ప్రజా ప్రభుత్వం...
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం: రాష్ట్రంలోని చిన్న దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పదవీ విరమణ లేదా మరణానంతరం పొందే గ్రాట్యుటీ రూ. 4 లక్షల నుంచి రూ. 8 లక్షలకు పెంచడంలో మంత్రి సురేఖ కీలక పాత్ర పోషించారు. ఈ విధంగా పెంచిన తర్వాత పదవీ విరమణ పొందిన, మరణించిన అర్చకులు, ఉద్యోగుల కుటుంబీకులకు మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో 36 మందికి రూ. 96.21 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హరీష్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. కాగా, సర్వీసులో ఉండగా మరణించిన వారికి దహన సంస్కారాల నిమిత్తం రూ. 20 వేల నుంచి రూ. 30 వేలకు పెంచినందుకు అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులు మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 36 మంది లబ్ధిదారులు, వారి కుటుంబీకులకు మంత్రి సంబంధిత చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ఆదాయం గతం కంటే చాలా పెరిగిందంటే... అందుకు, దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, దేవాదాయ సిబ్బంది కృషి అని కొనియాడారు. గత ప్రభుత్వంలో ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేశారని మంత్రి సురేఖ వాపోయారు. అయితే, తాము మాత్రం రాష్ట్రంలోని ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందుచేతనే, దేవాదాయ శాఖ నుంచి ఆదాయం గతం కంటే పెద్ద ఎత్తున పెరిగిందని గుర్తు చేశారు. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు వస్తే... తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన కార్యక్రమాల ద్వారా రూ. 2024లో 544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతన్నట్టు మంత్రి సురేఖ వివరించారు. గతంలో దేవాదాయ శాఖ అప్రాధాన్యం ఉండేదని... తాము వచ్చాక క్రియాశీలకంగా అయ్యాయని వారే చెబుతున్నారని... ఈ విషయం తనతో చాలా మంది ఇదివరకు అన్నారని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. ఆ శాఖలు గత ప్రభుత్వ పాలనా కాలంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని వ్యాఖ్యానించారు. తనకు దేవుడికి సేవ చేయడం చాలా ఇష్టమని, ప్రకృతిని కూడా దేవుడిగానే ఆరాధిస్తానని అన్నారు. అందుకే తనకు ఈ రెండు శాఖలు సోనియమ్మ, రాహుల్ గాంధీ, ఖర్గే, రేవంతన్న ఇచ్చారని తాను భావిస్తున్నట్టు వివరించారు. ఈ రెండు శాఖల్లో అభివృద్ధి పనులు చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు చెప్పారు. రానున్న రోజుల్లో కూడా దేవుడికి మరింత సేవ చేస్తూనే ఉంటానని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒకటే గుడికి నిధులు ఇచ్చారని, ఈ విషయం అందరికీ తెలిసిందేని అన్నారు. కానీ, తమ హయాంలో అన్ని గుడులకు నిధులు ఇస్తున్నట్టు చెప్పారు. తమకు రాగద్వేగాలు అనేవి లేవని, ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసుకునేందుకు తమ ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. తమ ప్రజా ప్రభుత్వ సంకల్పం ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేయడమేనని చెప్పారు. దేవాదాయ శాఖ ఉద్యోగులు ఆలయాల ప్రగతికి మరింత కృషి చేయాలని... బాగా పని చేసిన వారి సేవలను తాము తప్పక గుర్తిస్తామని మంత్రి సురేఖ వారికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహానికి వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ సర్టిఫికేషన్

- మంత్రి సురేఖ చేతుల మీదగా సర్టిఫికేషన్ అందజేత
- జూ అధికారులు, సిబ్బందిని అభినందంచిన మంత్రి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం :హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. అయితే, ఈ సర్టిఫికేషన్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చేతుల మీదుగా నెహ్రూ జులాజికల్ క్యూరేటర్ వసంతకు మంగళవారం తెలంగాణ సచివాలయంలో అందజేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ వరుసగా ఆరు సంవత్సరాలు ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొట్టమొదటి జూ అని మంత్రికి జూ ముఖ్య అధికారి వసంత తెలిపారు. ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్ నాణ్యతా నిర్వహణ ప్రమాణాలను నిర్ధారిస్తుందని చెప్పారు. వీటిలో జూస్ స్థిరమైన సేవా నాణ్యత, సమర్థవంతమైన, పారదర్శక అంతర్గత ప్రక్రియలు, జంతు సంరక్షణ, పెంపకంలో అనుసరించే ప్రామాణిక విధానాలు, టికెటింగ్ మరియు సందర్శకుల సేవలు, అత్యవసర ప్రతిస్పందన మరియు సిబ్బంది శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి ఇక్కడ ఉన్నాయని వివరించారు. ఏ జూకైనా ఐఎస్ఓ 14001 సర్టిఫికేషన్లు పొందడం ఒక పెద్ద విజయం అని చెప్పుకొచ్చారు. ఇది జూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పర్యావరణ నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని సూచిస్తుందన్నారు. ఐఎస్ఓ 14001: హైదరాబాద్ జూ అందుకున్న పర్యావరణ నిర్వహణ వ్యవస్థ వ్యర్థాల ఉత్పత్తిని పర్యవేక్షించడం, తగ్గించడం, శక్తి, నీటి వినియోగం, కార్బన్ పాదముద్ర, నివాస నిర్వహణ, కాలుష్య నియంత్రణ, బాధ్యతాయుతమైన వనరుల వినియోగం మరియు పరిరక్షణ, పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడంలో జంతుప్రదర్శనశాలల నిరంతర ప్రయత్నాలను సూచిస్తుందన్నారు. ఇంకా, జూ నిర్వహణకు జూ 5-స్టార్ రేటింగ్‌ను కూడా పొందిందని, ఇది జూ పొందగలిగే అత్యున్నత గుర్తింపులలో ఒకటి అన్నారు. 5 స్టార్ రేటింగ్ సర్టిఫికేట్ జూ జంతు సంరక్షణ, సంక్షేమం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ పద్ధతులను అనుసరిస్తుందన్నారు. దాంతోపాటు, సుసంపన్నమైన, జాతులకు తగిన ఎన్‌క్లోజర్‌లను అందిస్తుందన్నారు. పోషకాహారం, పశువైద్య సంరక్షణ మరియు పారిశుధ్యం యొక్క అధిక ప్రమాణాలను నిర్ధారిస్తుందన్నారు. ఈ ధృవపత్రాలు హైదరాబాద్ జూను దేశంలోని ఇతర జూలకు ఒక బెంచ్‌మార్క్ సంస్థగా, జంతు సంక్షేమం, పరిరక్షణ మరియు నిర్వహణలో అగ్రగామిగా, ప్రజా ప్రతిష్ట మరియు విశ్వసనీయతను పెంచడానికి, సందర్శకులు, దాతలు మరియు ప్రభుత్వ సంస్థలలో తుప్పు పట్టడానికి, సీఎస్ఆర్ మద్దతుకు అవకాశాలు, అంతర్జాతీయ సహకారాలు మరియు పరిరక్షణ ప్రాజెక్టులు మొదలైన వాటికి నిలయంగా నిలబెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ 1963 అక్టోబర్ 6న ప్రారంభించబడి, వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇది భారతదేశంలోని అతిపెద్ద జూలలో ఒకటి, ప్రపంచవ్యాప్తంగా 30 లక్షలకు పైగా సందర్శకులను ఆకర్షిస్తుందని మంత్రికి వివరించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పర్యావరణ పరిరక్షణకు చర్యలు

- 305 పరిశ్రమలు మూసివేత... మరికొన్నింటికి నోటీసులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం :తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పర్యావరణ చట్టాలు, నియమాలను అమలుకు కట్టుదిట్టం చేసింది. చట్టబద్ధమైన అధికారాలకు మరింత పదును పెట్టాలని నిర్ణయించింది. కాలుష్య తీవ్రత ఆధారంగా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(సీపీసీబీ) పరిశ్రమలను నాలుగు రకాలుగా విభజించిన విషయం తెలిసిందే. వాటిలో ఎరుపు, నారింజ, ఆకుపచ్చ, తెలుపు కేటగిరిలుగా నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ నాలుగు కేటగిరీలకు సంబంధించిన పరిశ్రమలు 12,264 ఉన్నాయి. కొత్త పరిశ్రమలకు అనుమతులివ్వడంతోపాటు ఇప్పటికే ఉన్న పరిశ్రమలు చట్టాలు, నిబంధనలను పాటిస్తున్నాయా? అంశాలను గుర్తించడానికి నిరంతరం పర్యవేక్షణలు, నోటీసులు జారీచేయడం పెనాల్టీలు జారీచేయడంతో కాలుష్యాన్ని నియంత్రించడానికి టీజీపీసీబీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది.జనవరి 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు కొత్త కంపెనీలకు పీసీబీ అనుమతి ఇచ్చింది. పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యకారకాలు, పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? లేదా అని నిర్ధారించడంతోపాటు నీరు, వాయు కాలుష్యాన్ని నివారించడానికి పీసీబీ అనుమతి జారీ చేస్తుంది. జనవరి, 2024 నుండి అక్టోబర్, 2025 వరకు 2620 కంపెనీల స్థాపనలకు అంగీకరిస్తుంది. అంతేకాదు సదరు కంపెనీ భవిష్యత్‌లో సంభవించే కాలుష్యకారకాల అంచనా, వాటి ప్రభావం ఆధారంగా కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతులు జారీచేస్తుంది. 3521 కంపెనీలకు కాన్సస్ట్ ఫర్ ఆఫరేషన్స్(సీఎఫ్ఓ) జారీచేసింది.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం నీటి కాలుష్య కారకాల పరిశ్రమలు 2193, వాయు కాలుష్య కారకాల పరిశ్రమలు 3164 ఉన్నాయని పీసీబీ గుర్తించింది. ఈ పరిశ్రమల పనితీరును పీసీబీ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారు. జనవరి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు పరిశ్రమల నుండి మొత్తం 7966 మురుగునీటి/ప్రమాదకర వ్యర్థాల నమూనాలు, 3807 గాలి కాలుష్య కారకాల నమూనాలను సేకరించారు. నమూనాలను లాబోరేటరీ పంపించడంతోపాటు రిపోర్టు వచ్చిన తర్వాత సంబంధిత కంపెనీలపై చర్యలు తీసుకునే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.305 కంపెనీలలో ఆపరేషన్లు నిలిపివేత జనవరి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు రాష్ట్రంలో 305 కంపెనీలకు మూసివేయాలని, ఉత్పత్తిని నిలిపివేయాలని పీసీబీ ఉత్తర్వులు జారీచేసింది. కాలుష్య నియంత్రణలో భాగంగా 2069 పరిశ్రమలకు సంబంధించిన కాలుష్య కారకాలను అధికారులు సమీక్షించారు. వీటిలో 1234 పరిశ్రమలకు నోటీసులు జారీచేశారు. అయితే పీసీబీ నిబంధనలు పాటిస్తున్నారని నిర్ధారించుకున్న తర్వాత 697 పరిశ్రమలకు మూసివేత రద్దు ఉత్తర్వులు జారీ చేసినట్టు అధికారులు చేశారు.పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలు, కాలుష్య కారకాలను గుర్తించడానికి 24/7 ఆన్ లైన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసింది. 501 అత్యంత కాలుష్య కారక పరిశ్రమల నుండి ఉద్గారాలు, కాలుష్య కారకాలను ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టమ్‌ల ద్వారా ట్రాక్ చేస్తున్నారు. జనవరి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు ఉద్గారాలు, కాలుష్య కారకాల నిబంధనలను అధిగమించినందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ మొత్తం 108 పరిశ్రమలను సమీక్షించి నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని, వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (ఈఓడీబీ) కింద కంప్యూటరైజ్డ్ తనిఖీల కేటాయింపు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఒక 'టూల్'ను అభివృద్ధి చేసింది. ఈ తనిఖీల అమలు డిసెంబర్ 2015 నుంచి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా యాదృచ్ఛిక ప్రాతిపదికన అధికారులకు తనిఖీ కోసం రెడ్ పరిశ్రమల కేటాయింపు జరుగుతుంది. జనవరి, 2024 నుండి అక్టోబర్, 2025 వరకు టాస్క్ ఫోర్స్ కమిటీ 1664 పరిశ్రమలను తనిఖీ చేసింది. 324 పరిశ్రమలను సమీక్షించడంతోపాటు తగు చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు.వేగవంతమైన ఫిర్యాదుల పరిష్కారం కోసం టీజీపీసీబీ టోల్-ఫ్రీ నంబర్ 10741, ఆన్‌లైన్ ఫిర్యాదు యాప్ 'జనవాణి%-%కలుష్య నివారిణి'ని ఏర్పాటు చేసింది. పారిశ్రామిక ప్రాంతాలలో రాత్రి పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నారు. బల్క్ డ్రగ్, రసాయన పరిశ్రమల నుండి వచ్చే ప్రధాన నీటి కాలుష్యాన్ని జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థలను కఠినంగా అమలు చేయడం ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు పరిశ్రమలలో శుద్ధి చేయబడిన మురుగునీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్టు చెబుతున్నారు. దీంతోపాటు సురక్షిత వ్యర్థాల నిర్వహణకు 5 కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, 26 ఈ-వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్లు, 4 కన్స్ట్రక్షన్, డెమోలిషన్ (సీఅండ్ డీ) వేస్ట్ ఫెసిలిటీలు, 12 బయో-మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ సునిత రెడ్డి

- వనపర్తి శాంతి అభివృద్ధి లక్ష్యంగా పరస్పర సమన్వయం
- శాంతి భద్రతలపై కీలక చర్చలు ఎస్పీ, కలెక్టర్ సమావేశం




వనపర్తి జిల్లా నగర నిజం నవంబర్ 25 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సునిత రెడ్డి, ఐపీఎస్. మంగళవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్.,ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించుకున్నారు.రెవెన్యూ,పోలీసు విభాగాల పరస్పర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఇద్దరు అధికారులు నిర్ణయించారు. రోడ్డు ప్రమాదాల తగ్గింపు, యువతలో చట్ట అవగాహన కార్యక్రమాలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అభిప్రాయపడ్డారు.ప్రజల సమస్యల పరిష్కారంలో వేగవంతమైన స్పందనకు కట్టుబడి పనిచేస్తామని నూతన ఎస్పీ తెలిపారు.జిల్లా శాంతి, అభివృద్ధి లక్ష్యంగా అధికార వ్యవస్థ కలిసి పనిచేయనుందని కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఐఏఎస్., పేర్కొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌కు నేతల శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నగర నిజం ప్రతినిధి):మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కొత్త కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్‌ను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు పరమేశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, బండి రమేష్, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ పీసరి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.నాయకులు వజ్రేష్ యాదవ్‌ను అభినందిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.జిల్లాలో పార్టీని మరింత చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు అందరూ ఏకమై ముందుకు సాగాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.**

# వనపర్తి పట్టణంలోని ఇళ్ల వద్దకు వెళ్లి రౌడీషీటర్ల కదలికలను ఆకస్మిక తనిఖీ చేసిన

- ఎన్నికల్లో శాంతి భద్రతకు భంగం కలిపిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ: సునిత రెడ్డి, ఐపీఎస్



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 25(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజ్ )నవంబర్-25:వనపర్తి జిల్లా కేంద్రంలోని మంగళవారం నాడు రాత్రి సమయంలో జంగాలగుట్ట, సాయినగర్ కాలనీలలో రౌడీషీటర్ల ఇళ్ల వద్దకు అకస్మాత్తుగా వెళ్లి వారి కదలికలను ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అశాంతి కార్యకలాపాలు, బెదిరింపులు, గుంపుగా తిరగడం, దాడులకు ప్రేరేపించడం, ఓటర్లపై ప్రభావం చూపే ప్రయత్నాలు కఠినంగా శిక్షార్హమని స్పష్టం చేశారు. చట్టం అందరికీ ఒకటేనని ఎస్పీ ఘాటుగా హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఎవరైనా రౌడీషీటర్లు, వారి అనుచరులు, లేదా ప్రభావిత వ్యక్తులు ప్రజలను బెదిరించడం, గొడవలకు ప్రేరేపించడం, మద్యం డబ్బుతో ఓటర్లపై ప్రభావం చూపడానికి ప్రయత్నించడం వంటివి తీవ్రమైన నేరాలు. ఇలాంటి కార్యకలాపాల్లో ఎవరైనా పాల్పడితే, వారు ఎవరైనా కానికఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎవరెవరితో మర్యాదగా నడుచుకోవాలి, ఎవరితో దూరంగా ఉండాలి అన్నదానిపై స్పష్టమైన హెచ్చరిక జారీ చేస్తున్నాను.మర్యాదగా వ్యవహరిస్తే మంచిది చట్టాన్ని అతిక్రమిస్తే సహించేది లేదని . ప్రజల శాంతి-భద్రతను కాపాడటం కోసం రాత్రింబవళ్లు పోలీసులు అప్రమత్తంగా పర్యవేక్షిస్తారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేసే దిశగా మా పర్యవేక్షణ అత్యంత కఠినంగా కొనసాగుతుంది ఎన్నికల శాంతి భద్రతను భంగం చేయాలనే ప్రయత్నం చేసే వారిపై పోలీసులు కన్నుగప్పకుండా నిఘా కొనసాగిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరి ప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# నారాయణపేట జిల్లా నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి

- సొంత గ్రామ ప్రజలు ఘనంగా గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు



నారాయణపేట జిల్లా: నగర నిజం నవంబర్ 25(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) మక్తల్ నియోజకవర్గం లో మంగళవారం నాడు నూతనంగా డిసిసి అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి వారి స్వగ్రామంలో గజమాలతో ఘన స్వాగతం పలకడం జరిగింది. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా హాజరై నాయకుడిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య , మార్కెట్ డైరెక్టర్ వినీతమ్మ , విజయ్ సింహ , ధన్వాడ వెంకట రాములు , ధన్వాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, మరికల్ మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజి , ప్రవీణ్ , బొంత మొగిలి , గోపాల్ , రాజు , అనిల్ , నరసింహ తదితరులు పాల్గొన్నారు.అలాగే మరికల్, ధన్వాడ మండలాలకు చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా భారీగా హాజరై కొత్తగా నియమితులైన డిసిసి అధ్యక్షులకు తమ మద్దతును ఆనందభాష్పాలతో సంతోషాన్ని వ్యక్త పరిచారు

# 7 వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్ పో -2025 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్ : నగర నిజం నవంబర్ 25(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)పౌల్ట్రీ హైదరాబాద్ లోని మంగళవారం నాడు హెచ్ఐసీసీ నోవాటల్ జరిగిన 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ ఎక్స్‌పో కార్యక్రమంలో సుమారు 50 దేశాల నుండి 500 పైగా ప్రతినిధులు పాల్గొని 3 రోజులపాటు పౌల్ట్రీ రంగం అభివృద్ధి పై ఈ ఎక్స్‌పో ప్రధాన చర్చ చేయనున్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి పై తీసిన ప్రత్యేక వీడియో ను పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు విడుదల చేసారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ17వ "పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో - 2025"ను ప్రారంభించడానికి ఇక్కడకు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.గత నాలుగు దశాబ్దాలుగా తెలంగాణ పౌల్ట్రీ రంగం ఎంతో క్రమబద్ధమైన మార్పును సంతరించుకుందని చెప్పడానికి నేను గర్వపడుతున్నానన్నారు. ఇది శాస్త్రీయంగా అభివృద్ధి చెందిన పరిశ్రమగా మారి, మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడుతోందని పేర్కొన్నారు.ప్రస్తుతం పౌల్ట్రీ పరిశ్రమ మన రాష్ట్ర జి డి పి కి సుమారు రూ. 22,938 కోట్లు సమకూరుస్తోందని,మన దేశంలో గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం 3వ స్థానం మరియు బ్రాయిలర్ కోళ్ల ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని ఈ సందర్బంగా గుర్తు చేసారు.మన రాష్ట్రంలో ప్రతిరోజూ 5.07 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయని పేదరికం మరియు పోషకాహార లోపంపై పోరాటంలో ఈ పరిశ్రమ మనకు అత్యంత శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగాడుతుందన్నారు.ప్రజల్లో ప్రోటీన్ వినియోగాన్ని పెంచడానికి మేము చేస్తున్న ప్రయత్నాలు సఫలమవుతున్నాయని పేర్కొన్నారు.జాతీయ సగటు గుడ్ల వినయోగం 81 ఉంటే,తెలంగాణలో తలసరి గుడ్ల వినియోగం 120 గా ఉందని,అలాగే జాతీయ సగటు చికెన్ వినియోగం 5.2 కిలోలు ఉంటే, తెలంగాణ లో చికెన్ వినియోగం 10.8 కిలోలుగా ఉందని తెలియచేసారు.ఉత్పత్తి ఎంత ముఖ్యమో, రక్షణ కూడా అంతే ముఖ్యమని పౌల్ట్రీ వ్యాధులను నివారించడానికి మరియు నియంత్రించడానికి పశుసంవర్ధక శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు.క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇచ్చి, రాష్ట్రవ్యాప్తంగా 1,300 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామని,ఏవియన్ ఇన్ఫ్లుఎంజా (బర్డ్ ఫ్లూ) వంటి అంటువ్యాధులు రాకుండా ఈ బృందాలు పర్యవేక్షిస్తున్నాయన్నారు.గ్రామీణ పేద కుటుంబాలకు పెరటి కోళ్ళ పెంపకం ఒక ముఖ్యమైన ఆదాయ వనరు అని మా ప్రభుత్వం గుర్తించి రాజశ్రీ, గ్రామప్రియ, వనరాజ మరియు రెయిన్‌బో రూస్టర్ వంటి మెరుగైన రకాలను పెంచడాన్ని మేము ప్రోత్సహిస్తున్నామని, అంతేకాకుండా భారత ప్రభుత్వ పథకాలైన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ మరియు ఆర్ కె వి వై సహకారంతో, పోషకాహార భద్రత మరియు అదనపు ఆదాయం కల్పించేందుకు లబ్ధిదారులకు ఈ కోళ్లను తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ రంగాన్ని భారీ ఉపాధి కల్పించే వనరుగా చూస్తున్నామని,ఈ రంగాన్ని కేవలం వ్యాపారంగా మాత్రమే కాకుండా, మన దేశ ఆరోగ్యానికి ఒక మూలస్తంభంగా మార్చడానికి చూస్తున్నామని ఈ రంగంలో ఉన్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయస్, వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా యునైటెడ్ పబ్లిక్ స్కూల్‌లో.. వార్షిక క్రీడా దినోత్సవం



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 25::తాండూర్:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని విలియం మూన్ పాఠశాల మైదానంలోయునైటెడ్ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు.క్రీడా దినోత్సవ కార్యక్రమానికి తాండూర్ డిఎస్పీ నర్సింగ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. అదేవిదంగా మానసికోల్లాసానికి క్రీడలు ముఖ్యమని తెలిపారు. విద్యలో రాణిస్తూ తల్లిదండ్రుల కలలను నిజం చేసి వారు గర్వించే స్థాయిలో ఉండాలన్నారు. అంతకు ముందు కబడ్డీ, వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సానియా బేగం, పాఠశాల ఉపాధ్యాయులు, జాయింట్ సెక్రటరీ కిరణ్ కుమార్, రవీందర్ రెడ్డి, సిబ్బంది, తల్లితండ్రులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో రేపటి నుండి నామినేషన్ల ప్రక్రియ షురూ

- 27 నుండి 29 లోపు నామినేషన్లు దాఖలు చేయాలని సూచించిన ఎంపీడీవో మున్నీ
- నవంబర్ 30 న నామినేషన్ల పరిశీలన
- డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ
- డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు



రాజేంద్రనగర్,నవంబర్ 25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని వివిధ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నవంబర్ 27వ తేదీ నుండి నామినేషన్లు దాఖలు చేయాలని శంషాబాద్ ఎంపీడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి మున్నీ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో మున్నీ వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని 21 గ్రామపంచాయతీలకు డిసెంబర్ 11వ తేదీన తొలి విడతగా పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యుల స్థానాలకు ఇప్పటికే అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నవంబర్ 27వ తేదీ నుండి 29వ తేదీ లోపు తమ నామినేషన్లను సమర్పించాలని ఎంపీడీవో మున్నీ సూచించారు. అయితే సర్పంచ్ స్థానంతో పాటు వార్డు సభ్యుల స్థానానికి పోటీ చేయదలచుకున్న అభ్యర్థులు డిసెంబర్ 29 సాయంత్రం ఐదు లోపు తమ నామినేషన్లను శంషాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని ఆమె సూచించారు. ఈ నేపథ్యంలో నవంబర్ 30వ తేదీన నామినేషన్ల పరిశీలన, డిసెంబర్ 2వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని ఆమె స్పష్టం చేశారు. అయితే నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీని చివరి గడువుగా నిర్ణయించినట్లు ఎంపీడీవో మున్నీ వెల్లడించారు. ఇదిలా ఉండగా డిసెంబర్ 11వ తేదీన తొలి విడతగా శంషాబాద్ మండలం లోని 21 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని ఎంపీడీవో మున్నీ వెల్లడించారు. అయితే డిసెంబర్ 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని శంషాబాద్ ఎంపీడీవో మున్నీ వివరించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేయదలుచుకునే అభ్యర్థులు నవంబర్ 27 నుండి 29 వ తేదీలోపు శంషాబాద్ లోని మండల కార్యాలయంలో తమ నామినేషన్ల దరఖాస్తులను సమర్పించాలని ఎంపీడీవో మున్నీ సూచించారు.

# వికారాబాద్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడికి ఘన సన్మానం

- సీతారాం పేట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమలింగం



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 25::వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ధారాసింగ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన సీతారాం పేట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమలింగం, డైరెక్టర్ నర్సిములు ఉన్నారు...

# మీడియా పై దాడిని ఖండించిన తూప్రాన్ జర్నలిస్టులు

- పోలీసులకు ఫిర్యాదు



మెదక్ బ్యూరో: నగర నిజం: , తూప్రాన్ మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో జర్నలిస్టుల పై అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు చేసిన సోషల్ మీడియా వేదికగా చేసిన దాడిని తూప్రాన్ జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. వివరాల్లోకి వెళితే.. పురాతన చరిత్ర కలిగిన అవుసులోని కుంట కట్టను జేసీబీ తో చదును చేసి కబ్జాలకు పాల్పడిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన తూప్రాన్ మున్సిపాలిటీ మాజీ ప్రజా ప్రతినిధి ని ప్రమేయం ఉందని బహిర్గతం కావడంతో స్థానిక జర్నలిస్ట్ లు పలు దిన పత్రికలలో వార్తలు రాసారు. ఆ వార్తలకు సదరు నాయకుడు స్పందిస్తూ ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఒకానొక సందర్భంలో సభలో సోషల్ మీడియా జర్నలిస్టులపై మాట్లాడుతూ చెంపలు పగులగొట్టాలన్న అప్పటి వీడియో ను కలుపుతూ జర్నలిస్టుల పై పరోక్షంగా దాడులు చేస్తామనే విధంగా ఆందులో మెస్సేజ్ తయారు చేసి హెచ్చరిస్తూ తూప్రాన్ లోని సామాజిక మాధ్యమాలలో సదరు నాయకుడు పెట్టిన పోస్టును ..స్థానిక తూప్రాన్ జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. తూప్రాన్ లో గత 40 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తి ని పరమావధిగా భావిస్తూ ధర్మాన్ని పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు అహర్నిశలు పనిచేస్తు ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉంటూ బాధ్యతా యుతంగా అహర్నిశలు సమాజ శ్రేయస్సు కోసం పని చేసే జర్నలిస్టుల పట్ల కొందరు అక్రమార్కులు రాజకీయ అవతారమెత్తి దాడులకు పాల్పడడం పట్ల తీవ్ర మనోవేదనకు గురవుతూ ఈ దాడిని ఖండించారు. సమ సమాజ నిర్మాణంలో కీలకంగా వ్యవహరిస్తున్న జర్నలిస్టుల పై జరిగిన ఈ దాడిని సభ్య సమాజం తలదించుకునే ఘాతుకంగా అభివర్ణిస్తూ రాజకీయ పార్టీలకతీతంగా ఖండించాలని కోరుతున్నాము. ఈ దాడికి పాల్పడిన సదరు నాయకుడి పై అధికార కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని తూప్రాన్ జర్నలిస్టులము కోరుతున్నాము.

NN
NEWS
నగరనిజం